# బ్రాహ్మణ జన్మ యొక్క ఆది వరదానం – స్నేహశక్తి ... 18–1–94

## స్నేహశక్తి యొక్క వరదానం ద్వారా అసంభవాన్ని సంభవం చేయించే స్నేహసాగరుడైన బాప్‌దాదా మాట్లాడుతున్నారు –

ఈరోజు నలువైపుల ఉన్న పిల్లలందరి యొక్క స్నేహపూర్వక స్మృతులు సమర్ధ బాప్‌దాదా వద్దకు స్నేహసాగరం వలె చేరుకున్నాయి. ప్రతి ఒక్క బిడ్డ మనస్సులో మనోభిరాముడు ఇమిడి ఉన్నారు మరియు మనోభిరాముని మనస్సులో స్నేహి పిల్లలందరు ఇమిడి ఉన్నారు. స్నేహం చాలా గొప్ప శక్తి.

స్నేహశక్తి కష్టాన్ని సహజం చేస్తుంది. ఎక్కడ ప్రేమ ఉంటుందో అక్కడ శ్రమ ఉండదు. శ్రమ మనోరంజనంగా అయిపోతుంది. శ్రమ ఆటగా అనిపిస్తుంది.

స్నేహశక్తి దేహం మరియు దేహప్రపంచాన్ని సెకనులో మరిపింపచేస్తుంది. స్నేహంలో ఏది మర్చిపోవాలనుకుంటే అది మర్చిపోగలరు, ఏది స్మృతి చేయాలనుకుంటే దానిలో లీనం అయిపోతారు.

స్నేహశక్తి సహజ సమర్పణ చేయిస్తుంది.

స్నేహశక్తి బాబా సమానంగా తయారు చేస్తుంది.

స్నేహం ప్రతి సమయం పరమాత్మ తోడుని అనుభవం చేయిస్తుంది.

స్నేహం సదా స్వయంపై బాబా ఆశీర్వాదాల చేయి ఛత్రఛాయ సమానంగా అనుభవం చేయిస్తుంది.

స్నేహం అసంభవాన్ని ఎంత సహజంగా సంభవం చేస్తుందంటే ఆ కార్యం జరిగి తీరుతుంది.

స్నేహం ప్రతి సమయం నిశ్చింతస్థితిని అనుభవం చేయిస్తుంది.

స్నేహం ప్రతి కర్మలో విజయం యొక్క నిశ్చితస్థితిని అనుభవం చేయిస్తుంది.

ఈవిధంగా స్నేహశక్తిని అనుభవం చేసుకుంటున్నారు కదా? బాప్‌దాదాకి తెలుసు – అనేక జన్మలు అనేకరకాలుగా శ్రమ చేసి అలసిపోయిన ఆత్మలుగా ఉన్నారు. రకరకాల బంధనాలలో బంధీ అయిన ఆత్మలు కనుక శ్రమ చేస్తూ ఉన్నారు. అందువలన ఆ శ్రమ నుండి ముక్తులు అయ్యేటందుకు బాప్‌దాదా సహజవిధిని అనగా స్నేహశక్తిని పిల్లలందరికీ వరదానంగా ఇస్తున్నారు. మీ బ్రాహ్మణజీవితం యొక్క ఆదిసమయాన్ని స్మృతి చేస్కోండి. జన్మతోనే స్నేహశక్తియే అందరికీ క్రొత్తజీవితాన్ని ఇచ్చింది. స్నేహం యొక్క అనుభూతి కోసం శ్రమించారా? శ్రమ చేయవలసి వచ్చిందా? సహజంగా అనుభవం చేసుకున్నారు కదా! కనుక ఈ ఆది జన్మ యొక్క అనుభూతియే వరదానం. ప్రేమలోనే లీనమైపోయారు. ఈ స్నేహ వరదానాన్ని సదా స్మృతిలో ఉంచుకోండి. శ్రమ చేయవలసిన సమయంలో ఈ వరదానం ద్వారా శ్రమను పరివర్తన చేసుకోగలరు. పిల్లలు శ్రమను అనుభవం చేసుకోవటం బాప్‌దాదాకి ఇష్టమనిపించదు. స్నేహశక్తి యొక్క విస్మృతియే శ్రమను అనుభవం చేయిస్తుంది. ఎంత పెద్ద ఎటువంటి పరిస్థితి అయినా కానీ ప్రేమతో, స్నేహంతో పరిస్థితి రూపీ పర్వతం కూడా పరివర్తన అయ్యి నీరు వలె తేలికగా అయిపోతుంది, రాయిని కూడా నీరుగా చేసుకోగలరు. మాయ ఎంత విరాటరూపంతో, సూక్ష్మరూపంలో వచ్చియున్నా సెకనులో

Created by Universal Document Converter

స్నేహసాగరంలో ఇమిడిపోండి అప్పుడు ఎదుర్కునే మాయాశక్తి కూడా సమాప్తి అయిపోతుంది. మీ ఇముడ్చుకునేశక్తి ఛూ మంత్రంగా కాదు కానీ శివమంత్రం అయిపోతుంది. అందరి దగ్గర శివమంత్రం యొక్క శక్తి ఉంది కదా లేక పోగొట్టుకుంటున్నారా? శివుని స్నేహంలో లీనం అయిపోండి కేవలం మునకలు వేసి వచ్చేయకండి. మధురమైన బాబా! ప్రియమైన బాబా! అని కొద్ది సమయం స్మృతిలో ఉంటున్నారు అంటే మునకలు వేసి మరలా తిరిగి వచ్చేస్తున్నారు అప్పుడు మాయా దృష్టి పడుతుంది. లీనం అయిపోతే మాయా దృష్టి నుండి దూరం అవుతారు. మరేమీ రాకపోయినా కానీ జన్మ యొక్క వరదానమైన స్నేహశక్తిలో ఇమిడిపోండి, లీనం అయిపోవటం రావటంలేదా? స్నేహం అయితే సహజమే కదా! అందరికీ అనుభవం ఉంది కదా! బ్రాహ్మణజీవితంలో ఆత్మికస్నేహం అనుభవం లేనివారు ఎవరైనా ఉన్నారా? ఉన్నారా ఎవరైనా? స్నేహమే సహజయోగం, స్నేహంలో లీనం అయిపోవటమే సంపూర్ణజ్ఞానం. ఈరోజు యొక్క గొప్పతనం కూడా స్నేహమే. అమృతవేళ నుండి విశేషంగా ఏ అలలలో తేలియాడుతున్నారు? బాప్‌దాదా యొక్క స్నేహంలోనే ఈదుతున్నారు కదా! సర్వాత్మలలో ఒక బాబా తప్ప మరేదైనా జ్ఞాపకం ఉందా? సహజస్మృతి ఉంది కదా లేదా శ్రమ చేయవలసి వచ్చిందా? సహజం ఎలా అయ్యింది? స్నేహం కారణంగా సహజం అయ్యింది. మరయితే కేవలం ఈరోజే స్నేహదినమా? సంగమయుగమే పరమాత్మని స్నేహ యుగం. కనుక యుగం యొక్క గొప్పతనాన్ని తెలుసుకుని స్నేహం యొక్క అనుభూతులను అనుభవం చేసుకోండి. స్నేహసాగరుడు స్నేహం యొక్క వజ్రాలను, ముత్యాలను పళ్ళాలతో నింపి ఇస్తున్నారు. కనుక మిమ్మల్ని మీరు సదా నిండుగా చేసుకోండి. కొద్దిపాటి అనుభవంతో సంతోషపడిపోకండి, సంపన్నంగా అవ్వండి. భవిష్యత్తులో అయితే స్థూల వజ్రాలు, ముత్యాలతో అలంకరించుకుంటారు. పరమాత్మని ప్రేమ యొక్క వజ్రాల, ముత్యాలు అమూల్యమైనవి. వీటితో సదా అలంకరించబడి ఉండండి. నలువైపుల ఉన్న పిల్లల యొక్క స్మృతి, స్నేహగీతం బాప్‌దాదా సదా వింటూ ఉంటారు. కానీ ఈరోజు విశేషంగా స్నేహస్వరూప పిల్లలకు స్నేహానికి బదులుగా సదా స్నేహిభవ! మరియు సదా స్నేహం యొక్క వరదానం ద్వారా సహజంగా ఎగిరేకళలో ఉండండి అని మరలా విశేషంగా వరదానం ఇస్తున్నారు. ఎలా అయితే చిన్న పిల్లలు ఏదైనా కష్టవిషయం లేదా పరిస్థితి వస్తే తల్లితండ్రుల ఒడికి చేరిపోతారు అలాగే మీరు కూడా సెకనులో స్నేహం యొక్క ఒడిలో ఇమిడిపోండి. అప్పుడు శ్రమ నుండి రక్షించబడతారు. సెకనులో ఎగిరేకళ ద్వారా బాప్‌దాదా దగ్గరికి చేరిపోండి అప్పుడు మాయ ఏ స్వరూపంలో వచ్చినా కానీ దూరం నుండే మిమ్మల్ని తాకలేదు. ఎందుకంటే పరమాత్మ ఛత్రఛాయలో ఉంటే ఆ ఛాయలోకే కాదు, దూరానికి కూడా మాయా ఛాయ పడలేదు. కనుక పిల్లలుగా అవ్వటం అంటే మాయ నుండి రక్షించుకోవటం. పిల్లలుగా అవ్వటం ఇష్టం కదా! పిల్లలుగా అవ్వటం అంటేనే స్నేహంలో ఇమిడిపోవటం. మంచిది.

**మనోభిరాముని మనస్సులో ఇమిడిపోయిన నలువైపుల ఉన్న పిల్లలకు, సదా శ్రమను ప్రేమలోకి పరివర్తన చేసుకునే శక్తిశాలి ఆత్మలకు, సదా పరమాత్మ స్నేహం యొక్క సంగమయుగాన్ని మహాన్‌గా అనుభవం చేసుకునే శ్రేష్టాత్మలకు, సదా స్నేహశక్తి ద్వారా బాబా యొక్క తోడు మరియు ఆశీర్వాదాల చేతిని అనుభవం చేసుకుని ఇతరులకు కూడా అనుభవం చేయించే విశేషాత్మలకు, సదా స్నేహసాగరంలో ఇమిడి ఉండే సమాన పిల్లలకుస్నేహసాగరుడైన బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter